# మహిళా సాధికారతతోనే ప్రగతి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎఫ్‌సీఎన్ ఆధ్వర్యంలో పేదలకు కుట్టుమిషన్ల పంపిణీ**



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 15 :** మహిళలు ఆర్థిక ప్రగతిని సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణ పరిధిలోని ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 మంది నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసి వారి ఆర్థిక ప్రగతికి సహకరిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు, గీత,థామస్ దంతులను ఆయన అభినందించారు. నిరంతరం ఒక యజ్ఞంలా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేయాలని తెలిపారు. ఎఫ్‌సీఎన్ పౌండేషన్‌కు తనవంతు సహకారంతో పాటు ప్రభుత్వ సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అగ్గనూరు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, సుదర్శన్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, విశాల శ్రవణ్ రెడ్డి, ఇబ్రహం, ముబారక్, ఎస్.బి.పల్లి ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు టౌన్, నవంబరు15,ప్రభాతవార్త :** ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తూ ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవనూరు,పెర్కంపల్లి గ్రామాల్లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను యన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ సర్కారు రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా తగినచర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట తాండూరు ఎఎంసి చైర్మన్ బాల్ రెడ్డి,వైస్.చైర్మన్ నర్సి రెడ్డి, నాయకులుహన్మంతు,అక్బర్ బాబా,భీమయ్య,ఖాసీం,ఎ పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీరింగ్ కళశాలలో సహాయోగ్

**మొయినాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త** : మొయినాబాద్ మండలంలోని కేజిరెడ్డి ఇంజనీరింగ్ కళశాలలో సహాయోగ్ 2.0 సోషియల్, ఆంత్రప్రెన్యూర్షిప్ సమ్మిట్ 2024 ఘణంగా నిర్వహించారు,ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిలుగా మిరాజ్ ఫహీం, ప్రొఫెసర్. క్రిష్ణ మోహన్, డాక్టర్ సాయి సత్యనారాయణ రెడ్డి, లు హాజరయ్యారు, ఈ సందర్బంగా వారు విద్యార్దులను ఉద్దేశించి మిరాజ్ ఫహీం, మాట్లాడుతూ విద్యార్దులు సృజనాత్మకత సోషియల్ ఇన్నో వేషన్ల పట్ల దృష్టిని కేంద్రీకరించడం ఎంతో ముఖ్యమన్నారు, బ్రిగేడియర్ గణేశం మాట్లాడుతూ విద్యాసంస్దలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో కలిసి వారి సమస్యలను అర్దం చేసుకొని ఉన్నటువంటి సమస్యల పట్ల విద్యార్దులకు వాటిని ఎలా పరిష్కరించాలో నేర్పించాలని కోరారు, సహాయోగ్‌కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు, ప్రో.క్రిష్ణ మోహన్ మాట్లాడుతూ విద్యార్దులకు విన్నూత్నమైన పాఠ్యాంశాలను భోదించడం ద్వారా వారు సమాజానికి ఉపయోగకరమైన వ్యక్తులుగా తీర్చిదిద్దవచ్చని వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. సత్యఇల్లా సీఈవో కేసే,సురేష్ సోమల, అధ్యాపకులు, ఐఐసికోఆర్డీనేటర్లు పాల్గొన్నారు,

## మండలంలో పలు గ్రామాలకు విద్యూత్ అంతరాయం

**మొయినాబాద్,నవంబర్15, ప్రభాతవార్త :** నేడు మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు మొయినాబాద్ మండల ఎఈ, బనోతు హాము తెలిపారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో వర్షాల కారాణంగా, ఈదురు గాలుల కారణం, విద్యుత్ తీగల సమస్యలను కనకమామిడి 33, 11కేవి యొక్క సబ్‌స్టేషన్ యొక్క మెంటేనేన్స్ కోరకు కనకమామిడి సబ్‌స్టేషన్‌కు ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగనున్నట్లు తెలిపారు, మధహానం 12 గంటల నుండి 2 గంటల వరకు అంతరాయం కలుగుతుంది, కనకమామిడి, అప్పరెడ్డి గూడ, సజన్‌పల్లి, తోల్కట్ట, చిన్నషాపూర్, ఎల్కగూడ, పెద్ద మంగళారం, ఇంకా కొన్ని ఫామ్‌హౌలకు విద్యుత్ అంతరాయం కగలుగుతందని తెలిపారు, దయచేసి గ్రామాల ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు, విద్యుత్ పనులు జరుగుతున్న సమయంలో గ్రామాల ప్రజలు వెంట వెంటనే ఫోన్‌లు చేస్తుంటారని, శనివారం మధ్యహానం 12 నుండి 2 గంటల వరకు సహకరించాల్సందిగా కోరారు.

## భక్తి, శ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు



ఎదులాబాద్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

**ఘట్‌కేసర్, నవంబర్15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శుక్రవారం కార్తీకపౌర్ణమి వేడుకలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు శివాలయాలకు వెళ్లి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం దీపాలు వెలిగించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ భ్రమరాంబమల్లికార్జునస్వామి దేవాలయం, లింగాలకుంట శ్రీనాగలింగేశ్వర స్వామి, హరిహరభవాని క్షేత్రం, ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీవిశ్వేశ్వరగిరి క్షేత్రం, ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవస్థానం, వెంకటాపూర్, కొండాపూర్‌లోని శివాలయాలు తదితర చోట్ల భక్తులు శివలింగానికి అభిషేకం చేశారు. పలువురు తమ ఇళ్లలో శ్రీసత్య నారాయణ స్వామివ్రతం, కేదారగౌరీ నోములను నిర్వహించారు. ఎదులాబాద్‌లో భ్రమరాంబికామల్లికార్జునస్వామి దేవాలయ ఆవరణలో మాజీ ఎంపిటిసి గట్టగల్ల రవి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయగా మాజీ ఎంపిటిసి మంకం రవి, ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్‌లు పూజలు చేశారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా పలువురు కీసరగుట్టలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని శివలింగాలకు పంచామృతాభిషేకం చేశారు. కార్తీకమాసంలో శివదర్శనం చేసుకోవడంతో పుణ్యఫలితాలు కల్గుతాయని శైవక్షేత్రాలలో భక్తుల సందడి నెలకొందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్ లో పావని మహిళలతో కలిసి కార్తీకదీపారాధన నిర్వహించారు. దీపాలు వెలిగించడం ద్వారా పాపాలు తొలగిపోయి పరమశివుని ఆశీస్సులు లభిస్తాయన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు - నిఘా వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం



నవాబుపేట మండల కేంద్రంలోని ప్రైవేట్ స్థలంలో పోసిన మట్టి

**నవాబుపేట, నవంబరు15 :** నిఘావైఫల్యం అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండలంలో రోజురోజుకు అక్రమ మట్టి తవ్వకాలు పెట్రేగిపోతున్నాయి. ఇష్టారాజ్యంగాఅక్రమంగాతవ్వకాలుజరుపుతున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల ఐజిపి సత్యనారాయణ, జిల్లాఎస్పి నారాయణరెడ్డిలు మట్టి తవ్వకాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హెచ్చరించిన లెక్కచేయకుండా సెలవు రోజులే అదునుగా ఈ దందా నిర్విఘ్నంగా కొనసాగుతోంది. మండలంలో మట్టి లభ్యత ఆర్కతల, వట్టిమీనపల్లి, మీనపల్లికలాన్, గేటువనంపల్లి,యావపూర్, చిట్టిగిద్ద, తదితర గ్రామాల్లో ఉంది. ఈ గ్రామాలనుండే అక్రమంగా మట్టితరలింపు కొనసాగుతోంది. మట్టి తరలించడానికీ సెలవు రోజుతో పాటు రాత్రిపూట సమయాల్లో వాహనాల్లో మట్టిని తరలిస్తున్నారు. ఇదులోజెసిబి, టిప్పర్, ట్రాక్టర్ వాహనాలు ఉన్నవారు కొందరు ఒక టీమ్‌గా ఏర్పడి అక్రమంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుటున్నారు.

గ్రామాల్లో ఇదివరకు ప్రభుత్వ ఆస్తులకు, మంచి చెడులకు కావలి కార్లు, వీఆర్‌వోలు ఉండేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్థిరచర ఆస్తులకు ఏదైనా ఆటంకం, నష్టం వాటిల్లితే వెంటనే విషయాన్ని సంబంధిత అధికారులకు చేరవేయడంతో సత్వర చర్యలు తీసుకునేవారు. వీఆర్‌ఓ వ్యవస్థను రద్దు చేయడంతో అధికారులకు సమాచారం చేరడం లేదు. అయితే గ్రామ కార్యదర్శులు ఉన్నప్పటికీవారు సెలవు రోజు స్థానికంగా అందుబాటులో ఉండకపోవడంతో పై అధికారులకు సమాచారం చేరడం లేదు. దీంతో అడ్డుఅదుపు లేకుండా మట్టితరలింపు కొనసాగుతోంది. రాత్రిపూట మట్టి అక్రమ తవ్వకాలు జరిపే సమయంలో స్థానిక ప్రజలు గమనించినా వారి జోలికి వెళ్ళే సాహసం చేయడంలేదు. ఎందుకంటే అక్రమంగా మట్టి తరలించే వారు ఎంతకైనా తెగించే స్థాయిలో టీంగా ఉండటంతో వారి జోలికి స్థానికులు వెళ్ళడానికి సాహసం చేయడం లేదని ఆయా గ్రామాల వారు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా మండలంలో మరో రకం దోపిడి కొనసాగుతోంది. చెరువు మట్టిని సహితం ప్రక్కదారి పట్టిస్తున్నారు.సాధాణ భూమిని వ్యవసాయానికీ అనుకూలంగా తయారు చేసుకునేందుకు చెరువు మట్టి అవసరం ఉన్నదని నమ్మబలికి, రియల్ ఏస్టేట్‌కు సంబంధించిన రాక్, భూముల్లో, గుంతలు పూడ్చేందుకు బంగారం లాంటి చెరువు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్న తీరు కూడా మండలంలో కొనసాగుతోంది.

ఈ విషయంలో కూడా అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారు. అందుకు ఉదహరణగా గతంలో వట్టిమీనపల్లి వద్ద లోపల రాతితో కూడిన గుంతలమయమైనా భూమిలో వందలాది టిప్పర్ల చెరువుమట్టిని రోజుల తరబడి తరలించి భూమిని సమతుల్యంగా చేసి ప్లాట్లుగా మార్చి విక్రహించుకుంటూ సొమ్ము చేసుకుంటున్న విధానాన్ని చెప్పవచ్చు. ఈ విధంగా బంగారం లాంటి చెరువు మట్టిని దుర్వినియోగం చేస్తున్నారు. పై అధికారులు ఈ విషయంలో కూడా ఆచితూచి అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది.

# విశ్వకర్మ బాలకృష్ణకు జాతీయ స్థాయి అవార్డు ప్రధానం



కొల్తూర్ గ్రామానికి చెందిన వి.బాలకృష్ణకు జాతీయ స్థాయి అవార్డు అందటంతో సన్మానించి అభినందించిన ఎంపి మల్లురవి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త:** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు మూడుచింతలపల్లి మండల విశ్మకర్మ అధ్యక్షులు వర్సోజి బాలకృష్ణ (కొల్తూర్)కు జాతీయ స్థాయి అవార్డును అందజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామ నాయకులు, మండల విశ్వకర్మ అధ్యక్షులు వర్సోజి బాలకృష్ణ విశ్వకర్మ సమాజానికి అందిస్తున్న సేవలను విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసింది. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్‌భవన్‌లో దేశంలోని 12రాష్ట్రాల విశ్వకర్మ సమాజానికి సేవలు అందించిన వారిని విశ్వకర్మ లీడర్స్‌గా గుర్తించి జాతీయ స్థాయి అవార్డులను అందజేశారు. జాతీయ స్థాయి అవార్డు ప్రధానం కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు, నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి, మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, తెలంగాణ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, సెంట్రల్ బిసి కమిషన్ మాజీ మెంబర్ తల్లోజి ఆచారి, తెలంగాణ బిసి సంఘాల అధ్యక్షులు కుందరం గణేశ్‌చారి, తెలంగాణ మనుమయ సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ న్యూఢిల్లీ ఛీఫ్ ఫౌండర్ నీలందుల పుష్పగిరి చేతుల మీదుగా జాతీయ స్థాయి అవార్డును వర్సోజి బాలకృష్ణకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వకర్మ సంఘం మాజీ కార్యదర్శి ముత్యాల లక్ష్మణ్‌చారి, మేడ్చల్ జిల్లా విశ్వకర్మ అధ్యక్షులు భాషపల్లి రమేశ్ చారి, మూడుచింతలపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి అంజనేయులుచారి, సంఘం ప్రధాన కార్యదర్శి రాములుచారి, తదితరులు పాల్గొన్నారు. విశ్వకర్మనాలెడ్జ్ సెంటర్ వారు బాలకృష్ణకు

# నాగారంలో ఒకే రాత్రి మూడు చోట్ల చోరీలు..

**-ఒక కిరాణ దుకాణం,రెండు ఇండ్లలో చోరి..**

**-సుమారు 4.5 తులాల బంగారం,**

**50 తులాల వెండి, రూ.47 వేల నగదు అపహరణ**



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

**ధారూరు, నవంబర్ 15, ప్రభాతవార్త :** తాళం వేసిన రెండు ఇండ్లు, ఒక దుకాణంలో తాళాలు పగలగొట్టి నగలు, నగదు ఎత్తుకెళ్లిన సంఘటన మండల పరిధిలోని నాగారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలో నాగారం గ్రామానికి చెందిన కావాలి నర్సింలు ఇంటికి తాళం వేసి తన బంధువుల ఇంటికి వెళ్ళాడు. అయితే శుక్రవారం ఉదయం స్థానికులు చూడగా ఇంటి తలుపులు తెరుచుకుని ఉండడంతో ఎవరైనా వచ్చారా అని చూశారు. ఎవరూ లేకపోవడంతో ఇంటి తాళాలు తెరిచి ఉన్నాయని స్థానికులు నరసింహులు కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. అతను ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో బీరువాలు తెరిచి ఉండడం గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం చేరవేశారు. ఇంకో వద్ద వడ్డే సంగప్ప తన ఇంటికి తాళం వేసి పక్కా ఇంటిలో పడుకున్నాడు. అదే అర్ధరాత్రి సమయంలో తన ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో నుండి పెట్టె ు తీసుకెళ్లినట్లు గుర్తించాడు. పరిసరాలను పరిశీలించగా ఇంటికి కొద్ది దూరంగా తీసుకెళ్లి పెట్టె తాళం విరగ్గొట్టారు. ఇరువురికి చెందిన 50 తులాల వెండి, 4.5 తులాల బంగారం 42 వేల నగదు అపహరించినట్లు తెలిపారు. కిరాణా దుకాణంలో తాళం విరగొట్టి గళ్ళలో నుంచి 5 వేల నగదు ు అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# అత్తాపూర్‌లో అలరించిన కుస్తీ పోటీలు

**-పోటీలను ప్రారంభించిన డిసిపి**





**అత్తాపూర్ నవంబరు15,ప్రభాతవార్త :** భారతదేశంలోని పురాతన క్రీడలలో ఎంతో ప్రసిద్ధి చెందింది రెజ్లింగ్ ఒకటి అని ఇది ప్రధానంగా శారీరకంగా దృఢంగా ఉండటానికి ఒక వ్యాయామంగా ఉపయోగపడుతుందని ప్రతి ఏటా కుస్తీ పోటీలను నిర్వహించడం అభినందనీయమని డిసిపి శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం సర్దార్ వల్లబ్ బాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ మైదానం కేంద్రంగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆరవ కుస్తీ పోటీలను రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ఈ కుస్తీ పోటీలలో హైదరాబాద్ నగరంలో నలుమూలల నుంచి రెజ్లర్లు పాల్గొని పోటిపడ్డారు.చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కుస్తీ పోటీలను వీక్షించడానికి అశేష సంఖ్యలో తరలివచ్చారు. కుస్తీ పోటీల కమిటీ చైర్మన్ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి ఎన్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి రాజు పైల్వాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, ఆ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీధర్, కొమురయ్య, మల్లేష్ యాదవ్, విజయ్ కుమార్, నల్లింగ్గ రమేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, అత్తాపూర్ సీఐ వెంకటరామిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాథ్‌పై గుర్తు తెలియని మృతదేహం

**ముషీరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఫుట్‌పాథ్‌పై గుర్తు తెలియని వ్యక్తి(45) మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి న్యూబోయిగూడలోని సెయింట్ ఫిలోమిన చర్చి పక్కన ఫుట్‌పాథ్‌పై వ్యక్తి మృతదేహం ఉందనే సమాచారం అందుకున్న గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని ఆ వ్యక్తి గురించి స్థానికులను విచారించారు. ఆ వ్యక్తి ఎవరో ఎక్కడ నుండి వచ్చాడో ఎవరూ చెప్పలేక పోవటంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి గాంధీ హాస్పటల్‌లోని మార్చురీలో భద్రపరిచామని సీఐ తెలిపారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో గ్యాస్ సిలెండర్ లీక్

**...ఒకరికి తీవ్రగాయాలు.గాంధీకి తరలింపు.**

**అల్వాల్ నవంబరు 15,ప్రభాతవార్త**

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో వంట చేస్తుండగా సిలెండర్‌లో నుంచి గ్యాస్ లీకై ఒకరు తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధిలోని హస్మత్‌పేట లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.హస్మత్‌పేట ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఆల్ స్పైసీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో శుక్రవారం వంట చేస్తుండగా అకస్మాత్తుగా సిలెండర్ నుంచి మంటలు చెలరేగాయి.అప్రమత్తమైన హోటల్ సిబ్బంది వెంటనే మంటలను ఆర్పివేసారు.ఈ ప్రమాదంలో హోటల్ యజమాని అప్సర్(30)కి తీవ్ర గాయాలు కాగా అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.ఎస్సై మహేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**గ్రేటర్‌లో 6,94,281**

**కుటుంబాలు సర్వే పూర్తి..**

**హైదరాబాద్, నవంబర్ 15,ప్రభతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే నిరుపేదల ఆర్థిక ప్రగతికి దోహదపడే అవకాశం ఉన్న నేపథ్యంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా సర్వే ముమ్మరంగా జరుగుతున్నది. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లకు వెళ్లి సర్వే చేస్తున్నారు. కుటుంబ సభ్యులు తక్కువ ఉన్న సందర్భంలో సర్వే అతి తక్కువ సమయంలో పూర్తి చేస్తున్నారు. కుటుంబ సభ్యలు ఎక్కువ మంది ఉన్న పక్షంలో ఎక్కువ సమయం పడుతున్నది. కుటుంబ సభ్యులు ఎన్యుమరేటర్లకు సమాచార సేకరణ సందర్భంగా పూర్తి సహకారం అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సమాచారాన్ని నమోదు చేస్తూ సంబందించిన కోడింగ్ ను సూపర్ వైజర్ లు పరిశీలించాలన్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ సర్వే నమోదులో ఎన్యుమరేటర్లు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కోడింగ్‌ను ర్యాండమ్ గా చెక్ చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తి చేసిన ఫారాలను సంభందిత సర్కిల్ కార్యాలయంలో అందజేసిన వెంటనే బ్లాక్ వారీగా ట్రంక్ బాక్స్ లో భద్ర పర్చాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో తప్పులకు ఆస్కారం లేకుండా ఈబి సూపర్వైజర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు సర్వే చేసిన ఫారాలను తప్పని సరిగా చెక్ చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఇప్పటి వరకు 27.74 శాతం సర్వే పూర్తి చేసారు. శుక్రవారం2,54,320 కుటుంబాలు సర్వే చేయగా ఇప్పటి వరకు 6, 94,281 కుటుంబాలు పూర్తి చేసారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేసిన బిఈ దాట్లఫౌండేషన్ వారు,పాల్గొన్న హెచ్ఎం,ఎంఇఒ వసంతకుమారి, ఉపాధ్యాయులు

***శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త :*** తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బయాలజికల్ ఈ దాట్ల ఫౌండేషన్ వారు క్రీడాపరికరాలను, ఆల్ఇన్‌వన్ బుక్స్‌ను ఉచితంగ పంపిణీ చేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూంకుంటలో విద్యార్థులకు జాయ్ ఆఫ్ గివింగ్ ప్రోగ్రామ్ కింద బిఈ దాట్ల ఫౌండేషన్ వారు క్రీడా పరికరాలు షటిల్ బ్యాట్స్, క్రికెట్ బ్యాట్స్, డిక్షనరీస్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, 10వతరగతి వారికి ఆల్ఇన్‌వన్ బుక్స్‌ను విరాళంగ వారు విద్యార్థులకు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు చేయూత నందించినందుకు బిఈ దాట్ల ఫౌండేషన్ వారిని, కోఆర్డినేటర్ దేనాను, వారి వలంటీర్లు సౌమ్య, వైష్ణవిలను ప్రత్యేకంగ ప్రధానోపాధ్యాయురాలు, ఎంఇఓ వసంతకుమారి అభినందించారు. విద్యార్థులకు ఇక ముందు కూడ సహకరించాలని బిఈ దాట్ల ఫౌండేషన్ వారికి ఆమె దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు తిరుమలేశ్, అన్నపూర్ణ, నాగశారద, వనజ, శ్రీనివాస్‌రెడ్డి, రజిని, వరలక్ష్మి, భాగ్యరేఖ, మహేశ్, శ్రీదేవి, మంజుల, పద్మ, రవి, అనూషలు, విద్యార్థులుపాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్‌పేట, నవంబరు 15, ప్రభాతవార్త :** అలియాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గుబ్బా ఫీడర్, జగ్గంగూడ ఫీడర్‌ల పరిధిలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించాలని అలియాబాద్ విద్యుత్ సెక్షన్ ఎఇ వెంకట నారాయణ పేర్కొన్నారు. శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లోని గుబ్బా ఫీడర్, జగ్గంగూడ ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు చెట్ల కొమ్మల తొలగింపుల కారణంగ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గమనించాలని ఆయన కోరారు. దీంతో లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంతో పాటు గుబ్బా కోల్డ్ స్టోరేజ్స్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఇ కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**శామీర్‌పేట, నవంబరు15,ప్రభాతవార్త:** ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయం ప్రాంగణంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని ముక్తేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ముత్తు గీతాంజలి పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలో శ్రీవిష్ణు,శివాలయం ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు ఉచితంగ కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగ ఆపరేషన్లు చేయటం జరుగుతుందని, మందులు అందజేస్తుందన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు కంటి వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు కంటి రోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలి: ఎస్ఎఫ్ఐ



ఉపాధ్యాయురాలికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 15, ప్రభాతవార్త:**

పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి మెస్‌చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర/బాలికల ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయులకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచింది కానీ విద్యార్థులకు మధ్యాహ్నభోజనానికి కేవలం రూ.8లు మాత్రమే అందిస్తున్నారని తెలిపారు. బోజనంలో భాగంగా రోజు గుడ్డు, అరటిపడు అందించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టిడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్య క్రమంలో మండల నాయకులు వేణారెడ్డి, శ్రీరామ్, రోహిత్, నితీష్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుమైసమ్మగుట్ట ఆలయంలో బహిరంగ వేలం

**ఘట్‌కేసర్, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఈనెల 20న ఘట్‌కేసర్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానంలో టెంకాయలు, పూజాసామాగ్రి సరఫరా హక్కులకు బహిరంగ వేలం వేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.భాగ్యలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానం మండపంలో బుధవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ-ధర్మాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి నిర్వహించే వేలంలో ఆసక్తి కల్గిన వారు పాల్గొనాలని కోరారు. కొబ్బరికాయలు, పూజాసామాగ్రి టెండర్ కాలపరిమితి 1 జనవరి 2025 నుంచి 31 డిసెంబర్ 2025 వరకు ఉంటుందని దీనికి రూ.10,000లు ధరావత్తు చెల్లించాలని తెలిపారు. దేవాలయ ఉద్యోగులు, ఆలయానికి బకాయిపడిన వారు వేలంలో పాల్గొనుటకు అనర్హులని, వేలంలో పాల్గొనే వారు ముందుగా దేవస్థానంలో ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ధరావత్తు చెల్లించని వ్యక్తి వేలంలో ప్రత్యేక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనే అవకాశం ఉండదని, హెచ్చు పాటదారుని వేలం పాట దేవాదాయశాఖ ఆమోదం మేరకు ఉంటుందన్నారు. వేలం పాట అయిన వెంటనే హెచ్చుపాటదారుడు వేలం సొమ్ము సగం వెంటనే చెల్లించాలని మిగతా సొమ్ము 2 రోజులలోపు చెల్లించాలని పేర్కొన్నారు. దేవస్థానం నిర్దేశించిన స్థలంలోనే సదరు దుకాణం నిర్వహించాలని, ఏడాది కాలపరిమితి ముగిసిన తర్వాత దుకాణాలను ఖాళీ చేసి దేవస్థానంకు అప్పగించాలని పేర్కొన్నారు. హెచ్చు పాటదారుని వేలంపాట దేవాదాయశాఖ వారి ఆమోదమునకు లోబడి ఉంటుందని, సమయానుకూలంగా షరతులు మార్చుటకు, ఎలాంటి కారణం చూపకుండానే వేలం పాటను నిలుపుదల, వాయిదా వేయడానికి దేవస్థానంకు సంపూర్ణ అధికారం ఉందని ఈఓ భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు.

# ప్రశంసలు అందుకున్న బాలలు



**అత్తాపూర్ నవంబరు15,ప్రభాతవార్త :**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సారస్వత పరిషత్తు వారు నిర్వహించిన వివిధ పోటీలలో జెడ్పిహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాల విద్యార్థులకు పాటల పోటిలో ఎన్ . నరేష్ 8వ తరగతి చిత్రలేఖనంలో డి. విఘ్నేష్, కథల పోటీలో టి.యశ్విత 8వ తరగతి, ఉపన్యాస పోటీలో ప్రైజ్ మనీ తో పాటు సర్టిఫికెట్, మోమెంటోను భారతదేశ పద్మభూషణ్ అవార్డు గ్రహీత శాంతబయోటెక్ అధినేత వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు అభినందించారు.

## మృతుని కుటుంబాలకు అండగా కాంగ్రెస్ కార్యకర్తలు

**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గొల్ల లక్ష్మయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. కాంగ్రెస్ కార్యకర్త మృతి చెందిన విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి 5000వేలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్ 5000 వెలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా వీరేష్ 2000, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కటికే మంజుల మల్లేష్ 5000 కాంగ్రెస్ యువ నాయకుడు వన్నాడ మనోహర్ గౌడ్ 2000 తుక్కుగూడ ఆనంద్ రెడ్డి 1000 రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మల్లేష్, వన్నాడ మనోహర్ గౌడ్, నవీన్, రాఘవేందర్ ఆనంద్, కృష్ణయ్య, ప్రవీణ్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త** అమ్మవారి ఆశీస్సులు ప్రజాలా అందరిపై ఎల్లవేళలా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని లింగందన గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాధాలు స్వీకరించారు. గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతే రాజు అవ్వాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త** ప్రతి రైతు రాజుల బ్రతకాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశంఅని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొత్తపేట, కేశంపేట, తొమ్మిది రేకుల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల పక్షాన నిలబడి ధాన్యం పండించిన ప్రతి రైతు కూడా రాజుల బ్రతకాలని వరి కొనుగోలు కేంద్రాలను ప్రణాళిక బద్ధంగా పకడిబందీగా నిర్వహిస్తున్నామని సరైన మద్దతు ధర కల్పించి రైతులు నష్టపోకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలకన మోని యాదయ్య, తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, గూడ వీరేశం, జగదీశ్వర్, కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు, భాస్కర్ గౌడ్, రావుల పెంటయ్య ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి లాలమోని చంద్రయ్య ముదిరాజ్, అన్నమగళ్ల రమేష్, రామ్ రెడ్డి సురేష్, తైద పర్వతాలు, కోరుదు రాములు, గ్రూప్ల నాయక్, ప్రకాష్ గౌడ్, కోనాయిపల్లి జంగయ్య, భాస్కర్ రెడ్డి, శశివర్ధన్, ఆంజనేయులు రఘుపతి, సుందరయ్య, పాండు, నాగేశ్వర్, నరసింహ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**తలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**

తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామపంచాయతీలో గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు శ్రీ సేవాలాల్ మహారాజ్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ పాతకోట తండా గ్రామపంచాయతీలో నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు,బదిలీ అయిన ఉపాధ్యాయులు శ్రీలత మేడం,సురేష్ సార్ అలాగే నూతనంగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ,బదిలీ అయిన పంచాయతీ సెక్రెటరీ రమేష్ సార్ కి, నూతనంగా ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ప్రెసిడెంట్ మోహన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ ఫౌండేషన్ మెంబర్స్ లకు తండా పెద్ద మనసులు ద్వారా సన్మాన కార్యక్రమం నిర్వహించాం.

## అంసపూర్తి ఇల్లు నిర్మాణం కోసం సిమెంట్ సాయం



**తలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో.. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ తండ్రి పేరు బాల్ రామ్ ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నగారి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకులు ఒరుగంటి వెంకట రెడ్డి గారు మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమందరెడ్డి చిట్టిల యాదయ్య గ్రామ అధ్యక్షుడు యాదయ్య జంగయ్య విజయ్ పాల్గొన్నారు.

## వనదుర్గా మాతను దర్శించుకున్న ఎస్పీ..

**పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకు్న ఉదయ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎస్‌పి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌పి కుటుంబ సభ్యులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు.

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సినీనటి నయన సారిక అన్నారు. బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నరగంలో జరిగిన బిబిజి బంగారు తల్లిఫౌండేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన నయన సారికమాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో రాణించాలన్నారు. కృషి పట్టుదల అంకితభావంతో రాణించాలన్నారు.

# ఆదర్శ రైతులుగా కాశమల్ల లక్ష్మమ్మ రాములు

**యాచారం, నవంబర్15, ప్రభాతవార్త..** యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన కాశమల్ల లక్ష్మమ్మ రాములు దంపతులు మూడెకరాల పొలంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ మెరుగైన లాభసాటి పంటలు పండిస్తూ ఆదర్శ రైతులుగా నిలుస్తున్నారు. ఉన్న మూడు ఎకరాల పొలంలో సీజన్ కు సంబంధించిన పంటలు పండిస్తూ ఆయా కాలంలో అధిక ధర లభించే పంటలను ఉత్పత్తి చేసి నేరుగా మార్కెట్ కి తీసుకెళ్లి లాభదాయకమైన వ్యవసాయం చేస్తున్నారు . గత 20 ఏళ్లుగా లక్ష్మమ్మ రాములు వినూతనమైన ప్రాంతంలో పండని అధిక డిమాండ్ ఉన్న పంటలు పండిస్తున్నారు. వ్యవసాయ అధికారులతో సన్నితంగా ఉంటూ సబ్సిడీల పైన కనుమూట్లను తీసుకొని ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేయడం రాములకు ఎంతో ఇష్టం, సబ్సిడీలు తను పొందుతూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ ప్రభుత్వం అందించే సబ్సిడీలను గురించి తెలుసుకుంటూ తోటి రైతులకు సమాచారం చేరవేస్తూ వారికి లాభం చేకూరేలాగా చేసి చేదోడు వాదోడుగా ఉంటూన్నారు. అత్యధిక లాభాలను పొందుతున్నారు. లాభసాటి పంటలు పండిస్తూ ప్రభుత్వం ఉన్నతాధికారులు వీరిని ఉత్తమ రైతులుగా గతంలో ఎన్నో మార్లు ఎంపిక చేశారు. సుమారు 65 ఏళ్ళ వయసులో కూడా రాములు వ్యవసాయ పొలంలో ఆలు, బీన్స్, తదితర భిన్న రకాలైన పంటలు పండిస్తున్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు యువ రైతులు ఆధునిక పద్ధతులు పాటించి మెరుగైన వ్యవసాయం చేస్తూ లాభాలు పొందాలని కోరుతున్నారు. ఫైల్ ఫోటో1 మిరప తోటలో ఆదర్శ రైతు కాశమల్ల లక్ష్మమ్మ రాములు దంపతులు



## అక్రమంగా పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి



**కొడంగల్ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త**

కొడంగల్ మండల కేంద్రంలో ఈరోజు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మరియు తీళిళీ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ దుద్యాల మండలం, లగచర్ల గ్రామం ఫార్మా రైతులపై, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ దుద్యాల మండలం లగాచర్ల రైతులు ఫార్మా కంపెనీకి మా భూములు ఇవ్వమని పదేపదే చెప్పంగా కూడా వినకుండా ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అనేకసార్లు గ్రామసభలు మళ్లీ మళ్లీ పెట్టి రైతులను భయభ్రాంతులకు గురిచేసి సాగు భూములను ఇవ్వాలని బలవంత పెట్టడం ద్వారా ప్రజలు ఆగ్రహానికి గురై ఈ సంఘటన జరిగి ఉండవచ్చు కానీ దేశానికి అన్నం పెట్టే రైతులను ఈ విధంగా బేడీలు వేసి అక్రమ కేసులు పెట్టి, అన్నం పెట్టే రైతును జైల్లో ఉంచడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఈ రైతుల యొక్క న్యాయమైన పోరాటాన్ని పక్కదారి పట్టించడానికి ఇతర పార్టీలపై నెట్టివేసి వాళ్ళ భూములు గుంజుకోవాలని ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం కాబట్టి మీకు రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఫార్మా కంపెనీని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు తైవాన్ చింతన కలిగి ఉండాలని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి చూపులు అందరిపై ఉండాలని రైతులు ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఆనందంగా ఉండే విధంగా ఉండాలని ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆయన అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం, కేశంపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గిరి యాదవ్, లాలమోని చంద్రయ్య ముదిరాజ్, రావుల పెంటయ్య ముదిరాజ్, జూలపల్లి అనసూయ, అనుమగళ్ల రమేష్, కోనాయిపల్లి జంగయ్య, తైద పర్వతాలు, కోరుడు రాములు, గ్రూప్ల నాయక్, నాగేశ్వర్,ప్రకాష్, నరసింహ, ఆంజనేయులు, రఘుపతి, సుందరయ్య,రాములు, పాండు,భాస్కర్ రెడ్డి, శశివర్ధన్,రాజేందర్, నిఖిల్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి పెట్టుబడిదారులు

**-విధానాల అమలులో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే**

**-టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబరు 15 ప్రభాతవార్త:** డబ్బు మూటలు పట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పెట్టుబడిదారులు వస్తున్నారని, ఉపాధ్యాయులు అందరూ అప్రమత్తంగా ఉండి హక్కుల కోసం పోరాడే అభ్యర్థులను ఎన్నుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గ టీచర్స్ అభ్యర్థిగా తనను రాష్ట్ర కమిటీ ప్రకటించిందన్నారు. విధానాల అమలులో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటే అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో జరిగిన టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీపీటీఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. విద్యావ్యవస్థలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా విద్యా వ్యతిరేక విధానాలు అవలంభించిందని, ప్రస్తుత సర్కార్ అదే దారిలో వెళ్తుందన్నారు. రాబోయేది ఉద్యమాల కాలమని, మార్చి తర్వాత మహా ఉద్యమం చేపట్టనున్నట్లు స్పష్టంచేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అయన డిమాండ్ చేశారు. అందరికీ విద్య, వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత, కానీ ప్రభుత్వాలు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణలో 4 శాతం మంది విద్యార్థులకు మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందని, మిగితా విద్యార్థుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బడ్జెట్‌లో ఉద్యోగస్తుల వాటా ఎంతో చెప్పడం లేదన్నారు. స్థానికతను ప్రతిబింబించేలా 317 జీవోను సవరించాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన విద్యా కమిషన్ ఇంకా పని ప్రారంభించలే దన్నారు. విద్య కొందరికోసం కాదు.. అందరి కోసం ఉండేలా కమీషన్ నిర్ణయాలు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ తరహాలో ఉండాలన్నారు. పైరవీకారుల చుట్టే ఆర్థిక శాఖ పని చేస్తుందని, వరుస క్రమంలో బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఎలు, పీఆర్సీ, జీపీఎఫ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, పూర్వ ప్రాథమిక స్థాయి విద్యను అంగన్వాడీలకులకు అప్పగిం చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమాలను అణచివేసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. నిర్మల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల ఉద్యమానికి మద్దతు పలికిన ఫెడరేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు విజయ్‌ను సస్పెండ్ చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. సామాజిక స్పృహతో రైతులకు వెన్ను దన్నుగా నిలిచిన విజయ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని అయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు అవసరమన్నారు. అన్ని సంఘాలను కలుపుకొని భవిష్యత్‌లో ఐక్య పోరాటాలు చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## కొడంగల్‌ను శాసిస్తున్న ఎనుముల తిరుపతి రెడ్డి

**ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్**



మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 15) :** కొడంగల్ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి ఏ హోదాలో శాసిస్తున్నారని లంబాడీ హక్కుల పోరాట సమితి ర్యా అధ్యక్షుడు ఎం.రాంబల్ నాయక్ ప్రశ్నించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి.చందర్ నాయక్, స్థానిక గిరిజన నేత చందు నాయక్, మల్లికార్జున్ తదితరులు మీడియాతో మాట్లాడారు. ఫార్మాసి టీ పేరిట ఉన్న 14 వేల ఎకరాలు కాదని తండాల్లో, గ్రామాల్లో నిరుపేద ప్రజల, రైతుల భూములను లాక్కునేందుకు కుట్ర చేయడం అన్యాయ మన్నారు. ప్రశ్నించిన నాయకులను, రైతులను, గిరిజనులను జైలులో పెట్టడం, బెదిరింపులకు దిగడం తిరుపతి రెడ్డికి తగదని ఆరోపించారు. లగచర్ల ఘటనలో పార్టీల పేరు చెప్పి సమస్యను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని అన్నారు. కలెక్టర్ స్థాయి అధికారులు తిరుపతిరెడ్డికి స్వాగతాలు పలుకుతున్నారని, ఏ హోదాలో తిరుపతి రెడ్డిని నియోజకవర్గంలో ఆంక్షలు లేకుండా విచ్చలవిడిగా తిరగనిస్తున్నారని ప్రశ్నించారు. ఓ వైపు పాలమూరు ఎంపీ డి.కె.అరుణను సైతం సంఘటనపై బాధిత కుటుం బాలను పరామర్శించకుండా, కొడంగల్‌లో పర్యటించకుండా చేస్తున్నా రని, మరోవైపు ప్రజలను, ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలను రానివ్వకుండా ఆంక్షలు విధిస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. లగచర్ల ఘటనలో కలెక్టర్ ఎలాంటి భద్రత లేకుండా రైతుల వద్దకు నేరుగా వెళ్లడం బట్టి చూస్తే ఆయనపై కూడా తగు అనుమానాలు ఉన్నాయన్నారు. అప్పటికే భూములు ఇవ్వమని ఎంతో మంది రైతులు పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని, అధికారులపై తిరగబడుతున్నారని, దాడులకు ప్రయత్నిస్తున్నారని తెలిసి ఏదో పార్టీకి చెందిన నాయకుడు పిలవగానే కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎలా వెళ్లారని పలు అనుమానాలు వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనలో కలెక్టర్‌పై ఉసిగొలిపి వివాదానికి కారణమైన వారు కాంగ్రెస్ పార్టీ వారే అయివుండవచ్చని అనుమానించారు. నాలుగు గ్రామాలు, ఆరు తండాల్లో పోలీసు పికెటింగ్ పెట్టి ఎవరినీ కలవకుండా ఆంక్షలు పెట్టడం అన్యాయమన్నారు. ఈ ఆంక్షల నేపథ్యంలో ఎంపీ డి.కె.అరుణ లాంటి ప్రజాప్రతినిధులకు కూడా పర్యటనకు అవకాశం లేదని, సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి మాత్రం చాలా స్వేచ్ఛగా తిరుగుతున్నారని అనుమానాలు వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములను ఫార్మాసిటీ పేరిట లాక్కొని ఇది ప్రజా పాలనగా చలామణీ కావడం సిగ్గుచేటన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే స్వయంగా ముఖ్యమంత్రేనని, ఈ విషయంలో ఆయన వైఖరి స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో విధించిన పోలీసు ఆంక్షలు, అమాయక గిరిజనులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయకపోతే కొడంగల్ నియోజకవర్గంలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

◆ ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

◆ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త:**

సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహిస్తు న్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాల నమోదును, కోమటూరులో ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారంను నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారంను తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యు మరేటర్లదే అని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సి న బాధ్యత ఉందన్నారు. ఎన్యూమరే టర్లు సర్వేలో క్వాలిటీతో పాటు క్వాంటిటీని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజుల్లో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు. సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్‌లలో ఎన్యుమరేటర్లద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రజలు సరైన సమాచారాన్ని ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మెదక్ మండలం కోమటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్ర యాల్లో నాణ్యతను పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. రైతు లకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియో గం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారు లను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొ ద్దని తెలిపారు.

## ప్రజలు సర్వేపై అపోహలు పెట్టుకోవద్దు

**రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**కొండపాక, నవంబరు 15, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ కుల గణన సర్వేపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని దుద్దెడ గ్రామంలోని 9వ వార్డు పంజర్ల కవిత నివాసంలో జరుగుతున్న సర్వేను మంత్రి సందర్శించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఎక్కడా ఇబ్బందులు లేవని ప్రజలు తమ సమాచారాన్ని స్వచ్ఛందంగా అధికారులకు వివరిస్తున్నా రన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి 35శాతం వరకు సర్వే పూర్తయిం దన్నారు. ఈ సర్వేలు బ్యాంక్ అకౌంట్,డాక్యుమెంట్లు లాంటివి అడగడం లేమని,కులం చెప్పెందుకు ఇష్టం లేకుంటే 999 ఆప్షన్ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**యాచారం,నవంబర్ 15, ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని మాల్, మంతన్ గౌరెల్లి, మంతన్ గౌడ్, యాచారం, నల్లవెల్లి, మొండి గౌరెల్లి, మొగుళ్ల పంపు గ్రామాలలోని 11 కె.వి ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ యాచారం పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 ఎంత ల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు సమస్యలను దృష్టిలో ఉంచుకొని ముందుగా ప్రత్యామ్న ఏర్పాటు చేసుకోవాలని సూచన చేశారు.

## అమ్మవారి దీవెనలు ప్రజల అందరిపై ఉండాలి

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



**కేశంపేట నవంబర్ 15 ప్రభాతవార్త** రేణుక ఎల్లమ్మ అమ్మవారి దీవెనలు ప్రజల అందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని లింగం ధన గ్రామంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. జగదీష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్, ప్రతాప్, పాపిరెడ్డి గుడా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, తొమ్మిది రేకుల మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, గ్రామస్తులు నాగిళ్ల రామస్వామి, నాగిళ్ల కృష్ణయ్య, నాగిళ్ల వెంకట్,పురుషోత్తం, భాస్కర్, బాలస్వామి, కానుగుల శ్రీను, తిరుపతి రెడ్డి, లింగం, శేఖర్, మణికంఠ, చిన్న రాములు, కిషోర్, మల్లేష్, నరసింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**35 శాతం పూర్తయిన సర్వే.. సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..**

**ఆటంకం కలిగిస్తే చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గ్రంథాలయాలు మంచి జ్ఞానాన్ని అందిస్తాయని.. పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు వేదికలు అవుతు న్నాయని రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథా లయంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలలో పుస్తకాల ఆవిష్కరణ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. గ్రూప్-1 ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలి పారు. 11 నెలలో 45 వేల ఉద్యోగాలు భర్తీ చేయ డం జరిగిందన్నారు. సమయం చాలా విలువైందని సమయాన్ని వృధాచేస్తే నష్టపోతారని చెప్పారు. సిద్దిపేట గ్రంథాలయానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశానికి నెహ్రూ గట్టి పునాది వేశారని, దాంతోనే నేడు దేశం అభివృద్ధిలో పయాణిస్తుంద న్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే 35 శాతం పూర్తయిందని.. సర్వేతో ఒక్క పథకం కూడా పోదన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయడానికి సర్వే ఎంతో మేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కులగణన సర్వే దేశానికి దిక్సూచిగా మారుతుందని వివరించారు. ప్రజలను చైతన్యం చేసి సర్వేను విజయవంతం చేయాలని ఎలాంటి అపోహలు పెట్టుకొవద్దన్నారు. సర్వేకు అటంకం కలిగిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కెడం లింగామూర్తి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయా లను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. జిల్లాలోని గ్రంథాలయాలలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, తహసీల్దార్ సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), శ్రీనివాస్ గౌడ్, డా॥సూర్యచంద్రవర్మ, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, కలీం, గయాజుద్దీన్,గ్రంథాలయ సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ రాష్ట్ర జట్టుకు ఎంపికైన మండల వాసి

**చిన్నశంకరంపేట, నవంబరు 15,ప్రభాతవార్త:** మండల పరిధి ఖాజా పూర్ గ్రామానికి చెందిన విష్ణు శ్రీ చరణ్ తూప్రాన్ పరిధి అల్లాపూర్ గురుకులంలో పదోతరగతి చదువుతున్నాడు. విద్యార్థి సభ్యుడిగా ఉన్న మెదక్ జట్టు ఇటీవల మల్కాజ్‌గిరిలతో రగ్బీ పోటీల్లో తృతీయ స్థానం పొందింది. విష్ణు సత్తా చాటడంతో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ మురళి తెలిపారు. గతంలో అండర్-14 జట్టులో రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విష్ణు శ్రీ ఛరణ్‌ను గ్రామస్తులు అభినందించారు.

### వనదుర్గమ్మను దర్శించుకున్న అదనపు కలెక్టర్ నగేష్

**పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం అదనపు కలెక్టర్ నగేష్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నగేష్‌ను ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా నగేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, నవంబరు 15, ప్రభాతవార్త:** కార్తీక మాస పౌర్ణమిని పురస్కరించుకొని నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయంలో శ్రీప్రస న్నాంజనేయా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు వేద పండి తులు, పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య భక్తి శ్రద్ధ లతో, నియమ నిష్ఠలతో ఘనంగా జరిపారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, సదానందం, గొల్ల సత్తయ్యయాదవ్, రేగన్‌నాయుడు, పాముల రమేశ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## షోలాపూర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి

**జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** మహారాష్ట్ర షోలాపూర్‌లో కొనసాగుతున్న ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ హోంశాఖ మంత్రి సుశీల్ కుమార్ షిండే, ప్రీనిత్‌షిండేలతో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రచారం చేశారు. ప్రచారంలో మంత్రితో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, తెలం గాణ సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డిలు పాల్గొని షోలాపూర్ సిటీ సెంట్రల్ భారత జాతీయ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చేతన్ పండిట్ నరోటేకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జహీరాబాద్ సిడిసి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client State Bank of India, Nagole Branch (Code No 21506), during course of business Nagapuri Srinivas, S/o N Chandraiah approached our Client for Housing loan (Plot purchase cum construction) and SBI accepted to grant the loan and he has entered into Agreement of Sale with Polapally Srinivas. S/o.P.Pandaraiah and he wishes to create charge by depositing of original documents after executing regd Sale Deed on his favour. And his vendor has lost i.e., Original Regd. General Power of Attorney Doc No 3703/2017. Book-I. Dt 18-08-2017, Registered with SRO Ghatkesar (SRO), in respect of the Plot bearing No.15, admeasuring 167 Sq yards or 139.6 Sq. Mrs., in Sy Nos 309. 319. 320. 321 and 322 of "Golden Valley", situated at Aushapur village & G.P., Ghatkesar Mandal, Medchal-Malkajgiri District and bounded by NORTH: Plot No.16. SOUTH: Plot No.14. EAST: Plot No 28. WEST : 30 Wide Road. He has given complaint to police Ghatkesar on 19.10.2024 stating that he lost above GPA. The police Ghatkesar has issued Certificate dated: 13.11.2024 to that affects stating that all possible efforts to trace out the said document but in vain.

If any person/Persons having any interest claim, any right, objection in above said property may approach the Manager, State Bank of India. Nagole Branch (Code No.21506) with proper claim within 7 days from the publication of this notice or else my client will proceed with above transaction further no claims will be entertained.

Sd/- Guda Venkateshwar Rao,
M.A., LL.M Advocate
# 3-4-526/7, "Kaveri Enclave" Flat No 104. Barkatpura. Hyderabad - 500 027
Cell 9948850011, 7386718100

